This question paper consists of **20** questions and **8** printed pages.

**8** పుటలున్న ఈ ప్రశ్నపత్రములో **20** ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

**9071**

# TELUGU
## (తెలుగు)
## (205)

**Code No.** / **కోడ్ నెం.** **70/S/O/T**

**SET/సెట్** **A**

**Day and Date of Examination :** ..................................................................

**(పరీక్ష యొక్క తేదీ మరియు రోజు)**

**Signature of Invigilators :** 1. ..........................................

**(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)**

2. ..........................................

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు మీకు ఇచ్చిన సమాధాన-పత్రంలో మాత్రమే సమాధానాలు రాయాలి.
2. ఈ ప్రశ్నాపత్రాన్ని చదవటానికి **15** నిమిషాల సమయం కేటాయించబడినది. ప్రశ్నాపత్రం మధ్యాహ్నం **02.15** గంటలకు పంపిణీ చేయబడుతుంది. మధ్యాహ్నం **02.15** నుండి **02.30** గంటల వరకు విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని మాత్రమే చదువుతారు మరియు ఈ వ్యవధిలో సమాధానపత్రం పై ఎలాంటి జవాబులు రాయరాదు.
3. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
4. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుసక్రమంలో ఉన్నది, లేనిది కూడా సరిచూచుకోవాలి.
5. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **(A), (B), (C)** మరియు **(D)** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
6. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయం **కేటాయించలేదు.** అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువులోగా జవాబులు రాయాలి.
7. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
8. ప్రశ్నపత్రం కోడ్ నెం. **70/S/O/T, Set** **A** సమాధాన పత్రం మీద రాయాలి.



UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279

# TELUGU

## (తెలుగు)

## (205)

సమయం : 3 గంటలు] [గరిష్ఠ మార్కులు : 100

సూచనలు : (1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(2) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.

(3) నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

---

‘అ’ విభాగం

1. ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు **నాలుగు** సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి, దాని సంకేతాన్ని మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి. **10 × 1 = 10**

(i) ‘విశ్వదాభిరామ వినురవేమ’ అని శతకం చెప్పిందెవరు ?

(A) బద్దెన (B) వేమన (C) మారన (D) భాస్కరుడు

(ii) కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చిన సమాధానాన్ని ఎన్నుకోండి.

(i) వేదం (ii) వాదన (iii) వదంతి (iv) వైఫల్యం

(A) (i) (iii) (ii) (iv) (B) (iv) (ii) (i) (iii)
(C) (iii) (ii) (i) (iv) (D) (ii) (iii) (iv) (i)

(iii) “దేశమంటే మనుషులోయ్” అన్నవారు

(A) గురజాడ (B) దాశరథి (C) కుందుర్తి (D) సినారె

(iv) ఉర్వర అను పదానికి అర్థం

(A) కొండ (B) ఇల్లు (C) భూమి (D) నది

(v) మనభాషను “ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్” అని అన్నేవారు ?

(A) పాశ్చాత్యులు (B) ఆంధ్రాలు

(C) భారతీయులు (D) మహమ్మదీయులు

(vi) విజయనగర సామ్రాజ్యం ఎవరికాలంలో పతనమైంది ?

(A) అచ్యుతరాయలు (B) శ్రీరంగరాయలు

(C) శ్రీకృష్ణదేవరాయలు (D) నరసరాయలు



UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR
**UNNATI EDUCATION**
**9899-436-384: 9654-279-279**

(vii) తుల్యభాగజననం పాఠం రాసిన వారు ?

(A) శ్రీనాథుడు (B) పోతన (C) నన్నయ్య (D) తిక్కన

(viii) మనదేశం లోని భిన్నభిన్న భాషాలు మాట్లాడేవారు తమ భాషాలకు అవసరమైన అక్షరస్వరూపాలను ఏ లిపి ఆధారంగా కూర్చుతున్నారు ?

(A) వేదలిపి (B) బ్రాహ్మీలిపి (C) తెలుగులిపి (D) హిందీలిపి

(ix) శోధించుట అంటే

(A) తినుట (B) శోషపడుట (C) శ్రమించుట (D) వెదుకుట

(x) వాటర్ పోలో క్రీడ దేనికి ఉదాహరణ

(A) బలక్రీడలకు (B) బల్లఆటకు (C) క్షేత్ర క్రీడలకు (D) జలక్రీడలకు

2. క్రింది వాక్యాల్లోని భావార్థం/సమాధానం అవునో, కాదో నిర్ణయించి మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి. **5 × 1 = 5**

(a) అనుగ్రహం అనే పదానికి అర్థం బరువు (అవును/కాదు)

(b) ఆంధ్ర విశ్వవిద్యాలయం దాశరథిని కళాప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. (అవును/కాదు)

(c) పుష్కరము పన్నెండేళ్ళు (అవును/కాదు)

(d) గౌతమి పేరు లోనే తుల్యభాగనదికి ఆ పేరు వచ్చింది. (అవును/కాదు)

(e) విజయనగర చక్రవర్తులలో కృష్ణదేవరాయతే ఉత్తమ శిల్పములలో కూడిన దేవాలయములను నిర్మింపజేసెను. (అవును/కాదు)

UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

3. క్రింది పదాలను జతపరచండి. **5 × 1 = 5**

| | 'క' విభాగం | | | 'గ' విభాగం |
|---|---|---|---|---|
| (a) | తొలితెలుగు కవయిత్రి | ( ) | (1) | దాశరథి కృష్ణమాచార్య |
| (b) | నేనురా తెలంగాణ సిగళాలు తెగగొట్టి | ( ) | (2) | కంప్యూటర్ |
| (c) | అమరేంద్రుడు | ( ) | (3) | తాళ్ళపాక తిమ్మక్క |
| (d) | ధరాధరము | ( ) | (4) | ఇంద్రుడు |
| (e) | ఎలక్ట్రానిక్ యంత్రం | ( ) | (5) | కొండ |



UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279

4. క్రింది వాక్యాల్లోని ఖాళీలను సరైన పదాలతో/సమాధానంతో పూరించండి. **5 × 1 = 5**

(a) విద్య నృపాల _______________.

(b) పద్యం వికసించుకొలది _______________ వ్యాపించు.

(c) గోడకేసి _______________ బద్దలు కొట్టు కుంటాను.

(d) అజంతా, లేపాక్షి చిత్రాలలో జీవకళ _______________ పడుతుంది.

(e) తిమ్మక్క రచన _______________ ద్విపద.

5. క్రింది పదాలకు **సరియైన** వ్యతిరేకార్థక బోధక పదాలను గుర్తించి రాయండి. **5 × 1 = 5**

(a) ప్రాచీన (పాత/ఆధునిక)

(b) మైత్రి (స్నేహం/విరోధం)

(c) సహనం (అసహనం/ఓపిక)

(d) వడిగా (నిదానంగా/వేగంగా)

(e) కల్ల (నిజం/అబద్ధం)

UNNATI
EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

6. క్రింది పదాలలోని శబ్దాలలోని, **ప్రకృతులకు వికృతులు మరియు వికృతులకు ప్రకృతులు** రాయండి. **5 × 1 = 5**

(a) పుణ్యము ________

(b) నెయ్యం ________

(c) పక్షి ________

(d) ముత్యము ________

(e) సంతసం ________

7. క్రింది పదాలకు **పర్యాయపదాలు** రాయండి. **5 × 1 = 5**

(a) భూపాలుడు (b) కోదండము (c) అనలము

(d) స్వర్గలోకము (e) పూవు



UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279

8. క్రింది పదాలకు **నానార్థాలు** రాయండి. **5 × 1 = 5**

(a) ఉత్తరము (b) హరి (c) పక్షము

(d) మిత్రుడు (e) పంకజము

9. క్రింది **జాతీయాలను** ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి. **5 × 1 = 5**

(a) కట్టుబాటు (b) చిమ్మచీకటి (c) కృషి చేయుట

(d) బ్రతికి బయటపడుట (e) ఆశ్చర్యపడుట

భాగం – ఆ

10. ఈ క్రింది వాటిల్లో **ఒక వాక్యం** లోని అలంకారాన్ని గుర్తించి వివరించండి. **2**

(a) చిమ్మ చీకటిలో తూర్పు సెమ్మెమీద

లేదా

(b) అనుదిన సంతోషణములు

జనిత శ్రమీతాప దుఃఖ సంతోషణముల్

UNNATI EDUCATIONS

11. ఈ క్రింది పద్యపాదాల్లో **ఒకదానిని** ఎన్నుకొని గణవిభజన చేసి, అది ఏ పద్యపాదమో తెల్పండి. **2**

(a) తరుణీ సుందర దంతఘట్టన లసతే తాంబూల రాగ ప్రభూ.

లేదా

(b) వారయ పథ్యమేదియగు నవ్విద మేర్పడ నిశ్చయింపుమా

12. ఈ క్రింది వాటిల్లో ఏవేని **రెండు** సమాస పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేరు చెప్పండి. **2 × 1 = 2**

(a) విద్యాసారము (b) జ్ఞానాన్వేషణ

(c) త్రైలోక్యపతి (d) మనోహరచ్ఛందము



**UNNATI EDUCATION**
**9899-436-384: 9654-279-279**

13. ఈ క్రింది వాటిలో ఏవేని **రెండింటిని** విడదీసి, సంధిపేరు తెల్పండి. **2**

(a) వాఙ్మయము (b) అన్నమాచార్యుడు

(c) వసంతోత్సవము (d) మొట్టమొదట

14. ఈ క్రింది బాషాంశాల్లో **రెండింటిని** వివరించండి. **2**

(a) విశేషణాలు (b) నామవాచకాలు

(c) బహువచనం (d) తృతీయ విభక్తి – ఉదాహరణ

15. ఈ క్రింది వాటిలో **రెండింటికి** వ్యుత్పత్త్యర్థాలు రాయండి. **2 × 1 = 2**

(a) నిర్జరులు (b) క్షితిజాతము

(c) ఇనవంశోద్భవుడు (d) వార్ధి –

16. ఈ క్రింది అంశాల్లో **ఒక్కదాన్ని** ఎన్నుకొని **వంద పదాలకు** మించని వ్యాసం లేదా లేఖ రాయండి. **5**

(a) భిన్నత్వంలో ఏకత్వానికి భారతదేశం గొప్ప ఉదాహరణ వివరిస్తూ వ్యాసం రాయండి.

(b) సమాచార సాంకేతిక విప్లవం ప్రగతికి మార్గం – వివరించండి.

(c) మీ ఊరిలో జరిగే జాతరకు రమ్మని ఆహ్వానిస్తూ నీ స్నేహితునికి ఒక లేఖ రాయండి.

(d) మీ ఊరి ప్రక్కన ఫ్యాక్టరీవల్ల ఏర్పడుతున్న కాలుష్యాన్ని నివారణాకోసం సంబంధిత అధికారికి అర్జీలేఖ రాయండి.

UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

17. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, క్లుప్తంగా భావాన్ని రాయండి / **లేదా**

అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **1 × 4 = 4**

(a) ఎంత చదువు చదివి ఏమి విన్నగాని
సూనుడవగుణంబు మానలేడు
బొగ్గ పాల కడుగ పోవునా మలినంబు
విశ్వదాభిరామ వినురవేమ.

**లేదా**



UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279

(b) ఈ క్రింది విషయాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

జానపద సాహిత్యం ప్రాచీనమైంది. జానపద సాహిత్యం మౌఖిక సాహిత్యమని, మౌఖికేతర సాహిత్యమని రెండు విధాలు. మౌఖిక సాహిత్యంలో గేయాలు, కథా గేయాలు, సామెతలు, పొడుపు కథలు, జానపద కథలు అనే ఉప-విభాగాలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి. తరతరాల మానవుల అనుభవాలకు సామెతలు ప్రతీకలు. విస్తృతమైన భావాన్ని కేవలం ఒక చిన్న వాక్యంలో వెల్లడి చేస్తుంది సామెత.

**ప్రశ్నలు :**

(1) ప్రాచీనమైన సాహిత్యం ఏది ?

(2) జానపద సాహిత్యాన్ని ఎన్ని విధాలుగా విభజించవచ్చు ? అవి ఏవి ?

(3) సామెతలు ఏ విభాగానికి చేరుతాయి ?

(4) తరతరాల మానవుల నుభవాలకు ప్రతీకలు ఏవి ?

18. ఈ క్రింది పద్యాల్లో **ఒక** పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి. **5**

(a) పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్ధిసెప్పి దురితోన్మేషంబు వారింతురే
శత్రుత్వంబు దలంప రెట్టియెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోక పవిత్రు దండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో !

**లేదా**

(b) ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూసెజ్జపై
నొకచో శాకము లారగించు, నొకచోనుత్కృష్ట శాలోదనం
బొకచో బొంత ధరించు, నొక్కక తరిన్ యోగ్యాంబరశ్రేణిచ లెక్కకు
రానీయడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదీన్. !



UNNATI EDUCATIONS
UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279

19. ఈ క్రింది వాటిల్లో **నాలుగు** ప్రశ్నలకు **యాభై** పదాల్లో సమాధానాలు రాయండి. **4 × 3 = 12**

(a) 'కోరికలను జయిస్తే కష్టాలు ఉండవు' అనడంలో కవి బోయి భీమన్న ఉద్దేశ్యం ఏమిటి ?

(b) 'దేశమంటే మట్టికాదోయ్' అన్న గురజాడ భావాన్ని వివరించండి.

(c) దాశరథి సూర్యోదయాన్ని వర్ణించిన విధానం రాయండి.

(d) విజయనగర వాసులు కళాప్రియులని నిరూం నిరూపించండి.

(e) గరుత్మంతుడు వజ్రాయుధాన్ని గౌరవించిన విధమేది ?

(f) తుల్యభాగుడు దేవతలను, రాక్షసులను ఏమని కోరాడు ?

(g) కృష్ణుడి చదువు గురించి అతడి తల్లి భర్తతో ఏమంది ?

(h) గిరిజనుల వృత్తులను గురించి రాయండి.

20. ఈ క్రింది వాటిలో **రెండు** ప్రశ్నలకు **వంద మాటల్లో** సమాధానాలు రాయండి. **2 × 6 = 12**

(a) లలితకళల గురించి తెలుపుతూ, వాటి ప్రయోజనాలు వివరించండి. వానినెలా సాధించగలమో తెలపండి.

(b) క్రీడలకు, సంఘజీవితానికి అవినాభావ సంబంధం ఏమిటో వివరించండి.

(c) సుభద్రాకళ్యాణ కథా విశేషత ఏమిటి ?

(d) శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టి సీతను వరించిన విధం వివరించండి.



UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR
UNNATI EDUCATION
9899-436-384: 9654-279-279